విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

ముస్లిం సోదరులకు కలెక్టర్ రంజాన్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర-ఏలూరు: ముస్లింల పవిత్ర పండుగైన రంజాన్ పండుగ పురస్కరించుకుని ముస్లిం సోదరులకు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ముస్లిం సోదరులు పవిత్ర రంజాన్ ఉపవాసాన్ని నిష్టతో కఠినంగా ఉపవాస దీక్షలను పాటించారని అన్నారు.క్రమ శిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయిక రంజాన్ పండుగ అన్నారు.పవిత్రతకు, త్యాగానికి, మత సామరస్యం, సోదర భావం చాటి చెప్పే పండుగను ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, అల్లా దయతో అందరి జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

అంతరాయాలు లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా

విశాలాంధ్ర - నిడమర్రు: రాష్ట్రంలో ప్రతి గ్రామానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి సీఎం జగన్మోహన్ రెడ్డి కృషి చేశారని ఉంగుటూరు శాసన సభ్యులు శ్రీనివాసరావు (వాసుబాబు) అన్నారు.

శుక్రవారం మండల కేంద్రమైన,నిడమర్రు గ్రామంలో 2 కోట్ల 80 లక్షల రూపాయలు వ్యయంతో నిర్మించిన 33/11కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసు బాబు మాట్లాడుతూ గ్రామాలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చెయ్యడానికి సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో వైసీపీ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ సబ్ స్టేషన్ ద్వారా నిడమర్రు గ్రామంతో పాటు మరొక 8 గ్రామాలకు ఆక్వా,గృహ అవసరాలకు ఎటువంటి ఇబ్బందులు అంతరాయాలు, లేకుండా విద్యుత్ సరఫరా జరుగుతుందని, రెండు 5 ఎంవీఏ ట్రాన్స్ఫార్మర్లతో నిర్మించిన ఈ నిడమర్రు సబ్ స్టేషన్ స్థానిక గ్రామాల వారికి విద్యుత్ కోతలు నుండి ఉపశమనం కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పొట్నూరి ఉమామహేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యులు కోడే కాశీ, ఎంపీపీ దనుకొండ ఆదిలక్ష్మి, వైస్ ఎంపీపీ సమయం వీరరాఘవులు తదితరులు పాల్గొన్నారు.

ఆక్వా రైతులకు నాణ్యమైన మేత

విశాలాంధ్ర-ఆకివీడు : ఆక్వా రైతులకు నాణ్యమైన రొయ్య మేతలు అందించేందుకు అత్యధిక టెక్నాలజీతో సంధ్యా మెరైన్స్ లిమిటెడ్ ముందుకొస్తుందని సంధ్యా మెరైన్స్ జనరల్ మేనేజర్ ప్రసన్న కుమార్ బిశ్వాల్ అన్నారు. ఆకివీడు మండలం అజ్జమూరు లో గణేష్ ఆక్వా ఫీడ్స్ ఆధ్వర్యంలో ఆక్వా రైతులకు సెమినార్ నిర్వహించారు.

ఈ సందర్భంగా జోనల్ మేనేజర్ హేమానంద్, రీజినల్ మేనేజర్ దుర్గాప్రసాద్ లు రొయ్యల సాగుపై తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. అనంతరం గణేష్ ఆక్వా ఫీడ్స్ అధినేత సంద్యాల శివ ను, ప్రసన్న కుమార్ బిశ్వాల్ లను రైతులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆకివీడు మండలం వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నంద్యాల లక్ష్మీ సీతారామయ్య మాట్లాడుతూ రైతులే దేశానికి వెన్నుముఖాన్ని రైతులకు నాణ్యమైన ఫీడ్ అందించడంలో సంధ్య మెరైన్స్ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఆక్వా ఫిట్స్ మేనేజర్ నంద్యాల దిలీప్,కేసిరెడ్డి మురళి, గ్రామ సర్పంచ్ చలపతి,బుంగ భీమయ్య, తోపాటు ఆక్వా రైతులు, సంధ్యా మెరైన్స్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీల నిర్వహణ అభినందనీయం

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : భీమవరంలో రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలను వారంరోజుల పాటు నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర కృష్ణ బలిజ సాధికారిక కమిటీ సభ్యులు గంటా త్రిమూర్తులు, తెలుగు యువత సభ్యులు మద్దుల రాము, ప్రముఖ పారిశ్రామిక వేత్త మెంటే వంశీ అన్నారు.

శుక్రవారం భీమవరం లూథరన్ హైస్కూల్ గ్రౌండ్‌లో జరుగుతున్న రాష్ట్రస్థాయి ఎన్టీఆర్ మెమోరియల్ క్రికెట్ పోటీలను వారు తిలకించి మాట్లాడారు. ముందుగా వీరవాసరం - సిసలి జట్ల టాస్ ను వేసి క్రీడలను అభినందించారు. నిర్వాహకులు మాట్లాడుతూ రాష్ట్ర నలుమూలల నుంచి 16 జట్లు వచ్చాయని, ఆదివారం ఫైనల్స్ జరుగుతాయని తెలిపారు. అనంతరం వారిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మైలబత్తుల ఐజాక్ బాబు, చెల్లబోయిన గోవింద్, కవూరు పృధ్వీ శంకర్, ముచ్చకర్ల సుబ్బారావు, శివ, లంకి చిన్ని, అల్లు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు మేలైన సేవలు అందించాలి

విశాలాంధ్ర-కాళ్ళ: మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగు పర్చుకుంటూ కార్పొరేట్ సంస్థలకు దీటుగా ఉపాధ్యాయులు మెరుగైన సేవలందించాలని ఏపిసి శ్యాంసుందర్ అన్నారు.మండల విద్యాశాఖాధికారి ఎ. రవీంద్ర అధ్యక్షతన జరిగిన ఒక రోజు సోషల్ ఆడిట్ కార్యక్రమంలో ఆయన

మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాడు-నేడు పథకం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు.ఈ పథకం విజయవంతం కావడానికి ఉపాధ్యాయులు ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు.ఎంఈఓ మాట్లాడుతూ మనిషి మానవ విలువలతో ముందుకు సాగాలంటే విద్య అత్యవసరం అన్నారు. ఏఎంఓ ఎం.శ్రీమన్నారాయణ మాట్లాడుతూ జగనన్న విద్యాకానుక సకాలంలో అన్ని ఒకేసారి ఇచ్చే ఏర్పాటు చేస్తున్నామని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఆర్.పి.బి.ఆర్.ఎం.కె స్వామి, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గ్రంధి

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : బుధవారం మార్కెట్లో శ్రీఅన్నపూర్ణమ్మ అన్నదాన సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మజ్జిగ చలివేంద్ర కేంద్రాన్ని శుక్రవారం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం భగవత్ సేవతో

సమానమన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ శరత్, చలపాక కృష్ణ భవాని, స్వాతి, ఏఎం సి చైర్మన్ కోటిపల్లి బాబు, మున్సిపల్ కమిషనర్ ఎస్ శివరామకృష్ణ, ఎంఇ త్రినాధరావు, రాష్ట్రగౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, పట్టణ కన్వీనర్ తోట భోగయ్య, రామాయణం సత్యనారాయణ, మల్లుల శ్రీనివాసరావు, మానే కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

మోదీని గద్దె దించే వరకు ఐక్యపోరాటం

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం : దేశంలో ప్రజాస్వామ్యం, మతసామ రస్యతకు తీవ్ర విఘాతం కలిగిస్తూ రాజ్యాంగ విరుద్ధంగా పాలన సాగిస్తున్న నరేంద్రమోడీ ప్రభుత్వాన్ని గద్దె దించడమే ధ్యేయంగా పోరాడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు, సీపీఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ఎస్.కె. గ్రౌండ్లో జరిగిన సీపీఐ, సీపీఐ, సీపీఎం ప్రచారభేరి యాత్ర జిల్లా బహిరంగ సభకు భీమారావు, బలరాం అధ్యక్ష వర్గంగా వ్యవహరించి మాట్లాడుతూ కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో జగన్ పరిపాలన వల్ల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పెట్రోలు, డీజిల్, గ్యాస్ అధిక ధరలతోపాటు నిత్యావసర వస్తువుల ధరలు పెంచి ప్రజల జీవనం దుర్భరం చేశారన్నారు. జీఎస్టి విధించి ప్రజలపై అదనపు భారం మోపారన్నారు.చెత్తపై పన్ను,రైతుల విద్యుత్ మోటార్లకు మీటర్లు బిగించి,రైతులకు వ్యతిరేకంగా వ్యవసాయ చట్టాలు, కార్మికులకు వ్యతిరేకంగా లేబర్ కోడ్‌లు తెచ్చి రైతులకు, కార్మికులకు తీవ్ర హాని తలపెట్టారన్నారు. సిపిఐ, సిపిఎం దేశ వ్యాపిత పిలుపుమేరకు ఈనెల 30 వరకు జిల్లా వ్యాప్తంగా ప్రచార యాత్రలు కొనసాగిస్తామన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరిని ప్రజల దృష్టికి తీసుకెళ్తామన్నారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కలిశెట్టి వెంకట్రావు, నెక్కంటి సుబ్బారావు, మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి యస్. పుష్ప కుమారి, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి డి. కళ్యాణి, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతకాయల బాబూరావు, ఎఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి. సోమసుందర్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె. రాజా రామ్మోహన్ రాయ్, సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.సీతారాం ప్రసాద్,బొద్దాని నాగరాజు, కళింగ లక్ష్మణరావు, నెక్కంటి క్రాంతికుమార్, టి.అప్పలస్వామి, తాడేపల్లిగూడెం పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరరావు,మండల కార్యదర్శి ఉల్లింకల జయకృష్ణ,సీపీఐ నాయకులు గంజి రాజు, సనపల శ్రీనివాస్, పూసరపు వెంకట్రామరాజు, కోన గొల్లయ్య, బి.లక్ష్మీ నారాయణ, ఆరేటి మృత్యుంజయరావు, టి.గంగాభవాని, అల్లం రాము,సిపిఎం పట్టణ కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు నాయకులు చిర్ల పుల్లారెడ్డి, సిరపురపు రంగారావు,ఎఐటియుసి నాయకులు తుమ్మలపల్లి శ్రీనివాస్, దాకే మునలయ్య, దేవ పెద్దిరాజు, సావారపు దేవి తదితరులు పాల్గొన్నారు.

కైకలూరులో: రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ కేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దెదించండి దేశాన్ని కాపాడండి నినాదంతో సిపిఐ, సిపిఎం ఆధ్వ ర్యంలో ప్రచార భేరి యాత్ర శుక్రవారం నిర్వహించారు. రెండు రోజులు పాటు జరిగే కైకలూరు నియోజకవర్గ ప్రచార భేరి యాత్రను కైకలూరు మార్కెట్ యార్డ్ వద్ద సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, సిపిఎం జిల్లా నాయకులు డి.ఎస్.వి.డి.ప్రసాద్ ప్రారంభించారు. ఈ ప్రచార

యాత్ర మండలంలోని కైకలూరు, ఆటపాక బుజబులపట్నం, పల్లెవాడ, ఆలపాడు, సోమేశ్వరం, ఉప్పుటేరు సెంటర్ ప్రాంతాల్లో సాగింది. ఈ సందర్భంగా బండి వెంకటేశ్వర రావు, డిఎస్‌విడి ప్రసాద్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ విధానాల ఫలితంగా ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దేశ సంపదను, ప్రభుత్వ రంగ పరిశ్రమలను అంబానీ, అదానీ లాంటి కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేస్తోందని విమర్శించారు. మోడీ ప్రభుత్వాన్ని గద్దెదించాలని సిపిఎం, సిపిఐ పార్టీలు చేస్తున్న పోరాటాన్ని అందరూ బలపరచాలని కోరారు. సీపీఐ జిల్లా నాయకులు పి.కన్నబాబు, సిపిఎం నియోజకవర్గ నాయకులు ఎస్. మహంకాళి మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ,సిపిఎం నాయకులు కే.లెనిన్, నాగేశ్వరరావు, కృష్ణ, ప్రకాష్, మహేష్, అనిల్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చాట్రాయిలో: పంటలను చీడపీడలు పట్టిపీడించినట్లు దేశాన్ని బీజేపీ, రాష్ట్రాన్ని వైసీపీ పట్టిపీడిస్తున్నాయని సీపీఐ రాష్ట్ర సమితి నాయకులు పి.జమలయ్య ధ్వజమెత్తారు. శుక్రవారం చాట్రాయి మండలంలోని పలు గ్రామాలలో సిపిఐ,సిపిఎం ప్రచార బేరి యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలలో జమలయ్య మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యవాదులపై ఎందరో మహనీయులు ప్రాణ త్యాగాలు చేసి స్వాతంత్రాన్ని సాధించి ప్రజల కోసం ఎన్నో హక్కులను సాధిస్తే మతోన్మాద బిజెపి గద్దెనెక్కిన తరువాత ప్రజల హక్కులను కాలరాస్తోందన్నారు.దేశంలో వ్యవసాయ రంగాన్ని సర్వనాశనం చేస్తున్న ఘనత

నరేంద్ర మోడీకే దక్కిందన్నారు. రైతు పండించిన పంటకు మద్దతు ధరల కోసం ఢిల్లీలో సంవత్సర కాలం పాటు రైతులు చేసిన పోరాటంలో 750 మంది రైతులను పొట్టన పెట్టుకున్న దుర్మార్గపు ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కన్వీనర్ రాయంకుల లక్ష్మణరావు, సిపిఐ నూజివీడు నియోజకవర్గ కార్యదర్శి బత్తుల వెంకటేశ్వరరావు, సిపిఎం మండల కార్యదర్శి కే భాస్కరరావు, సీనియర్ నాయకులు చాగంటి రాజారావు, టిఎన్‌ఎమ్ సూరి తదితరులు పాల్గొన్నారు.

టి నరసాపురంలో: సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచార భేరీ యాత్రను జయప్రదం చేయాలని సిపిఐ, సిపిఎం మండల కార్యదర్శులు సాకా గంగరాజు,

తుమ్మల సత్యనారాయణ కోరారు. మండలంలోని అల్లూరి సీతారామరాజు నగర్‌లో శుక్రవారం యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో, చింతలపూడి, లింగ పాలెం మండలాల్లో మూడు రోజులపాటు ప్రచార బేరి యాత్ర జరుగుతుందన్నారు. మండలంలో మోటర్ సైకిల్ యాత్ర, చింతలపూడి, లింగపాలెం మండలాల్లో ఆటో ప్రచార యాత్ర జరుగుతుందన్నారు. పన్నుల భారంతో ప్రజలు అనేక ఇక్కట్లు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరంకి వెంకట్రావు, మడకం కుమారి పార్టీ సభ్యులు సానుభూతిపరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారస్తుల అభివృద్ధికి అడ్డంకులు

- ప్రజా ప్రతినిధుల జులుం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం: చిరువ్యాపారస్తుల అభివృద్ధికి అన్నీ అడ్డంకులేనా? కొయ్యలగూడెం పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న చేపల వ్యాపారస్తుల దుకాణాల ఏర్పాటు కు ఫిషరీష్ శాఖ తరపున రూ. 3 లక్షల60వేలు మంజూరు కాగా, పరింపూడి గ్రామ పంచాయతీ తరుపున రూ. 3 లక్షల90 వేలతో నిర్మిస్తున్న చేపల దుకాణాలకు అన్ని అడ్డంకులే ఎదురవుతున్నాయి. పంచాయతీ సర్పంచ్, వార్డు మెంబర్లు , ప్రజా

ప్రతినిధుల ఆధ్వర్యంలో చేపల దుకాణాల ఏర్పాటుకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అధికార పార్టీలో ఉన్న కొంతమంది ప్రజాప్రతినిధులే చేపల దుకాణాలు నిర్మించవద్దని అడ్డుకోవడంతో చిరు వ్యాపారం చేసుకుని జీవనం కొనసాగించే మత్స్యకారులు దిక్కు తోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రజల అభివృద్ధిని కోరుకునే ప్రజాప్రతినిధులే చిరు వ్యాపారుల అభివృద్ధికి సహకరించకపోవడంతో, మత్స్యకారులు నిరాశ ఆందోళన చెందుతున్నారు. గ్రామ పంచాయతీ ద్వారా నూతనంగా షెడ్డులు నిర్మించి, తమకు ఇస్తున్నారని ఆనందం ఎన్నో రోజులు లేదు.ప్రజా ప్రతినిధుల అడ్డంకులతో తమ జీవితాలు దుర్భరంగా మారి ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని, ఎండ వేస్తే ఎండలో, వాన వస్తే వానలో, నెత్తిన నీడ కూడా లేకుండా వ్యాపారాలు నిర్వహించవలసి వస్తుందని వాపోతున్నారు. తమను పట్టించుకునే నాధుడు లేడా అనే సమయంలో ఫిషరీస్ శాఖ, గ్రామపంచాయతీ వారి ఆధ్వర్యంలో నూతనంగా దుకాణాలు నిర్మిస్తున్న తరుణంలో మండలానికి చెందిన ప్రజా ప్రతినిధి దుకాణాల నిర్మాణాన్ని నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేయడం ఎంతవరకు న్యాయమని మత్స్యకారులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా తమ మొండి పట్టుదలకు పోకుండా మత్స్యకారులకు అండగా ఉండాలని కోరుతున్నారు.

భూమి వివాదంపై గ్రామసభ

విశాలాంధ్ర - లింగపాలెం : టీసీహెచ్ఆర్ పాలెంలో వ్యవసాయ భూములకు పట్టాలు పంపిణీపై వివాదం నెలకొనటంతో అధికారులు శుక్రవారం గ్రామసభ నిర్వహించి ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు.

గ్రామంలో ఆర్ఎస్ నెంబర్ 37/1లోని 12 ఎకరాల 56 సెంట్లు బండి పోరంబోకు భూమిగా రెవెన్యూ రికార్డులలో ఉంది. ఈ భూమిని కొన్నేళ్ళుగా 15 మంది ఆక్రమించు కుని సాగు చేసుకుంటున్నారు. ఈ భూమిని సాగు చేసుకుంటున్న వారమంతా పేదలమని, సాగులో ఉన్న ఈ భూములకు పట్టాలు ఇవ్వాలంటూ వీరు జిల్లా అధికారులను కోరుతూ వస్తున్నారు. బండిదారిగా ఉన్న ఈ భూమికి పట్టాలు ఇస్తే పలు సమస్యలు తలెత్తుతాయని, వీటికి పట్టాలు ఇవ్వవద్దంటూ గ్రామానికి చెందిన మరికొందరు అభ్యంతరం తెలిపారు. దీనిపై గ్రామసభ నిర్వహించి అభిప్రాయాలు సేకరించాలని జిల్లా అధికారులు ఆదేశించారు. దీంతో గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సభలో తహశీల్దార్ ఆర్.వి.మురళీకృష్ణ, డిఎల్‌పిఓ వెంకటరత్నం, పంచాయితీ విస్తరణాధికారి రత్నకుమార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బలరాం, సర్వేయర్ విఠల్, పంచాయితీ కార్యదర్శి హరికృష్ణ, గ్రామ రెవెన్యూ అధికారి ఖాదర్ తదితర ప్రభుత్వ ఉద్యోగులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. గ్రామసభకు వచ్చిన వారి నుంచి వివరాలు సేకరించారు. ఉభయుల వాదనలను లిఖితపూర్వకంగా నమోదు చేశారు. ఈ వివరాలను కలెక్టర్‌కు అందిస్తామని వారి ఆదేశాల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని విచారణకు వచ్చిన అధికారులు వెల్లడించారు.

మద్దతు ధరకు ధాన్యం కొనుగోలులో రైతు సంతృప్తి ప్రధానం

- జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి

విశాలాంధ్ర-ఏలూరు: రబీ సీజన్ కు సంబంధించి రైతులు పూర్తిస్థాయిలో సంతృప్తి చెందేలా రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్య సేకరణ అమలు చేస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి తెలిపారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని గౌతమి సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా వ్యవసాయ సలహా మండలి కమిటీ సమావేశం జిల్లా వ్యవసాయ సలహా మండలి కమిటీ అధ్యక్షులు వెజ్జు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి మాట్లాడుతూ రబీ సీజనకు ధాన్యం కొనుగోలుకు సంబంధించి రైతులు పూర్తిస్థాయిలో సంతృప్తి చెందేలాగా జిల్లాలోని 136 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం రబీ సీజన్‌కు 3.29 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి జరగవచ్చని తెలిపారు. ధాన్యం కొనుగోలు సేకరణకు సంబంధించి జిల్లాలో 72 ఏజెన్సీలను గుర్తించామన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ సరఫరాల సంస్థ, వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, లీగల్ మెట్రాలజీ, రవాణా , తదితర శాఖల అధికారులతో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల వాసు బాబు, వ్యవసాయ శాఖ సలహా మండలి అధ్యక్షులు వెజ్జు వెంకటేశ్వరరావు, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ కే. మంజు భార్గవి, జిల్లా వ్యవసాయ శాఖ జెడి రామకృష్ణ, ఎస్ఇ ఇరిగేషన్ కే శ్రీనివాసరావు, మార్కెటింగ్ డిఎం ప్రసాద్ గుప్తా, ఏలూరు ఆర్డీవో పెంచల కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

రబీ ధాన్యం కొనుగోళ్ళను విజయవంతంగా పూర్తి చేయాలి

- జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి

విశాలాంధ్ర-భీమవరం: రబీ ధాన్యం కొనుగోళ్లను అధికారులు సమన్వయంతో విజయవంతంగా పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి తెలిపారు.శుక్రవారం స్థానిక కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో వివిధ రెవెన్యూ అంశాలపై జిల్లా జాయింట్ కలెక్టర్ రామ్ సుందర్ రెడ్డి సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో జాప్యం లేనివిధంగా పంట కోతలు పూర్తయిన వెంటనే కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలన్నారు.

క్షేత్రస్థాయిలో సమస్యలు వస్తే వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. గన్ని బ్యాగులకు కొరత లేని విధంగా ముందస్తు ఏర్పాటు చేసుకోవాలన్నారు. జిల్లాలో 6.40 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా నిర్ణయించినట్టు తెలిపారు. జిల్లాలో 270 పి.పి.సి సెంటర్లు ప్రారంభించాల్సి ఉండగా వరి కోతలు జరుగుతున్న మండలాల్లో ఇప్పటివరకు 144 సెంటర్లను ప్రారంభించినట్టు తెలిపారు. బాయిల్డ్ రైస్ కొనుగోలు అనుమతించడం జరిగిందని ఇందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్ల జాబితా క్లైమ్ లను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.కృష్ణవేణి, నరసాపురం సబ్ కలెక్టర్ ఎం.సూర్య తేజ, భీమవరం ఆర్డీవో దాసిరాజు, సివిల్ సప్లైస్ డి.ఎం టి.శివరామ ప్రసాద్, డీఎస్ఓ ఎన్.సరోజ, జిల్లా అగ్రికల్చర్ అధికారి జడ్.వెంకటేశ్వరరావు, జిల్లా కోపరేటివ్ అధికారి రవికుమార్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి దుర్గేష్, జిల్లా సర్వే అధికారి జాషువా, వివిధ మండలాల తాసిల్దార్లు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించండి

సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: అపరిష్కృతంగా ఉన్న మున్సిపల్ వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ, సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కమిషనర్ భవానీ ప్రసాద్ ను ఆయన కార్యాలయంలో కలిసి పలు కార్మిక సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు యూనిఫాం, చెప్పులు,కొబ్బరినూనె, గ్లౌజులు,మాస్కులు, శానిటైజర్ లు అందజేయాలని కోరారు. మున్సిపాలిటి పరిధిలో ఉన్న జనాభా ప్రకారం కార్మికులను నియమించా లన్నారు. పదవి విరమణ చేసిన, మరణించిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. కార్మికులకు ప్రతీ నెలా ఒకటో తేదీన జీతాలతో పాటు హెల్త్ అలవెన్సు ఇప్పించాలని ఈ.ఎస్.ఐ, కార్డులలో కుటుంబ సభ్యులను జతపరచి కార్డులు ఇవ్వాలన్నారు. ఉద్యోగ విరమణ చేసిన కార్మికులకు పి.ఎఫ్ ను తక్షణం పరిష్కరించాలని,2022 ఫిబ్రవరి నుండి హెల్త్ అలవెన్స్,మిగిలిన బకాయిలు ఉన్న హెల్త్ అలవెన్స్ చెల్లించాలని తదితర డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. కమిషనర్ భవానీ ప్రసాద్ సానుకూలంగా స్పందించినట్లు కృష్ణ చైతన్య తెలిపారు.మే 10 వ తేదీ లోగా తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయకపోతే మే 10 వ తేదీ నుండి దశల వారీగా ఉద్యమం చేపడతామని కమిషనర్‌కు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి జే.వి.రమణ రాజు,స్థానిక మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి)అధ్యక్ష, కార్యదర్శులు కొత్తూరి నాగేశ్వరరావు, కుసపాముల విఘ్నేష్, సిపిఎం పట్టణ కన్వీనర్ పి. సూర్యారావు, సీఐటీయూ అధ్యక్ష, కార్యదర్శులు బర్రె బాలరాజు, గొన్నూరి లక్ష్మణరావు, స్థానిక పబ్లిక్ హెల్త్ వర్కర్ లు,పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ వాడకంపై అవగాహన

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: హెల్మెట్ వాడకంపై పట్టణ సీఐ బాల సురేష్ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహన దారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా సిఐ బాల సురేష్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రదేశాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించామని హైవే నుండి క్రాస్ రోడ్డు కు వెళ్ళే ప్రదేశాల్లో వాహన దారుల అవగాహన కొరకు రబ్బర్ పెయింటింగ్ లను వేయించినట్లు చెప్పారు.నిత్యం హైవే రోడ్లపై వాష్ అండ్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నమని అందువల్ల ప్రమాదాల శాతం తగ్గించగలిగామన్నారు. ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ధరించి ప్రమాదాల బారిన పడకుండా ప్రాణాపాయం నుండి కాపాడుకోవాలన్నారు. ప్రతీ పాఠశాల,కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులకు రహదారి ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు.హెల్మెట్లు వాడకుండా ప్రయాణించే ద్విచక్ర వాహన దారులకు జరిమానాలు విధించకుండా అక్కడికక్కడే హెల్మెట్లు కొనిపించి హెల్మెట్ల పై అవగాహన,వాటి విలువ గురించి వివరిస్తున్నట్లు తెలిపారు. ఆయనతో పాటు ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణ ,సిబ్బంది ఉన్నారు.

ధాన్యం కొనుగోలు సమస్యలపై రైతుల ఆందోళన

జాతీయ రహదారిపై బైఠాయింపు

విశాలాంధ్ర-భీమడోలు: ధాన్యం పట్టుబడులకు సంబంధించి రైతులకు సరిపడా గోనె సంచులు ఇవ్వాలని, ట్రాన్స్ పోర్ట్ వాహనాలు ఏర్పాటు చేయాలని ఏలూరు జిల్లా భీమడోలు మండ లం పూళ్ల జాతీయ రహదారి వద్ద రైతులు ఆందోళన చేపట్టారు. పూళ్ల, ఎంఎం పురం గ్రామాలకు చెందిన రైతులు శుక్రవారం జాతీయ రహదారి వద్ద

బైఠాయించి తమ సమస్యను పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు. హైవే దిగ్బంధనానికి సిద్ధ పడ్డారు. అదే సమయానికి అటుగా వెళుతున్న దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ రైతుల వద్దకు వెళ్ళి మద్దతు తెలిపారు. రైతుల సమస్యను పరిష్కరించి , న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేసారు. ఇదే క్రమంలో ఉన్నతాధికారులతో ఫోనులో మాట్లాడారు. రైతుల సమస్యలను వివరించారు. తక్షణమే సమస్యను పరిష్కరించాలని లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. భీమడోలు సిఐ వెంకటేశ్వరరావు, తహశీల్దార్ షంషుద్దిన్, ఎస్ఐ చావా సురేష్‌లు రైతులకు నచ్చజెప్పి ఆందోళన విరమింపజేశారు.

స్పందన ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర-టీ నరసాపురం: స్పందన ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి జివివి సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి పై వివిధ శాఖల

అధికారులతో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు నెలల్లో స్పందనలో వచ్చిన ఫిర్యాదులు, వాటి పరిష్కారానికి చేపట్టిన చర్యలపై శాఖలవారిగా సమీక్షించినట్లు ఆయన తెలిపారు. విద్యాశాఖ, ఐసిడిఎస్ లలో నాడు-నేడు పనుల పురోగతిపై , గ్రామ పంచాయతీలో నిర్మాణ దశలో వున్న ప్రభుత్వం కార్యాలయయాల ప్రగతిపై, వ్యవసాయ, గృహ నిర్మాణ శాఖల పనితీరు,ప్రజల ఆరోగ్యం పట్ల ఆరోగ్య శాఖ చేపడుతున్న చర్యలు పై సమీ క్షించినట్లు ఆయన తెలిపారు. వేసవి దృష్ట్యా మంచినీటి సమస్యలు తలెత్త కుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జె వి సుబ్బారావు,మండలం అభివృద్ధి అధికారి ఎస్ టి స్వామి, విద్యాశాఖాధికారి టి రామ్మూర్తి, ఎఇ డి ముత్యాల రావు, ఆర్ డబ్ల్యు ఎస్ ఎఇ కె గంగరాజు, పి ఆర్ ఎఇ సంపత్ కుమారి పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

కస్పా పెంటపాడులో అంబేద్కర్ జయంతి

విశాలాంధ్ర-పెంటపాడు: ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు కస్పా పెంటపాడు తూర్పు హరిజన పేట అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి

ముఖ్య అతిథులుగా దళిత హక్కుల పోరాట సమితి డి హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి కలింగ లక్ష్మణరావు, గ్రామ సర్పంచ్ పీతల సత్యనారాయణ, తాడేపల్లిగూడెం ఏఎంసి వైస్ చైర్మన్ జామిక్రిష్ణ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గొర్రెల శ్రీధర్, తెలుగు రైతు సంఘం నరసాపురం అధ్యక్షులు పాతూరి రాంప్రసాద్ చౌదరి మాట్లాడుతూ అంబేద్కర్ జీవితమంతా అంటరానితనం అస్పృశ్యత, కుల నిర్మూలన,అన్ని కులాల వారి మధ్య ఆర్థిక, రాజకీయ సమానత్వం కొరకు, బడుగు బలహీన వర్గాల వారి కొరకు, ఎన్నో పోరాటాలు చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపా రన్నారు. దళిత నాయకుడు సురగాల రాంబాబు, వైసిపి నాయకులు బొమ్మి నాయుడు, పొట్ల ఏడుకొండలు, కిలాడి రాము,అంబేద్కర్ యువజన సంఘం దువ్వాడ చిన్న, బత్తుల సూరి, తురకల పవన్, టీ రాజు, షేక్ సహన్నా పాల్గొన్నారు.

ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం మండలం సి.హెచ్.అగ్రహారం, కాశిపాడు గ్రామాల్లో ఫ్రై డే డ్రై డే కార్య క్రమం ఆరోగ్య సహాయకుడు నామాల రాజు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత అన్నారు. కనీసం వారంలో ఒక్కరోజైనా పొడి వాతరణంగా ఉంచాలని దోమలను నిర్మూలిద్దాం, పరిసరాలు పరిశుభ్రత మన అందరి బాధ్యత అని అన్నారు.దోమ కాటుకు గురికాకుండా దోమ తెరలు వాడాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు బి.దుర్గ భవాని, పి.దుర్గ, టి.వర లక్ష్మి, కృష్ణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

పచ్చిరొట్ట పైరు సాగుతో నేల సారం పెరుగుదల

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం రూరల్ : వరికోతల అనంతరం గ్రామాల్లోని రైతులు వ్యవసాయ క్షేత్రాల్లో పిల్లిపెసర, జనుము లాంటి పచ్చి రొట్ట పైరు సాగు. చేయడం ద్వారా నేల సారాన్ని సంరక్షించుకో వచ్చని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు పి. మురళీకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు అందుబాటులో 50 శాతం రాయితీతో పిల్లిపెసర, జనుము అందుబాటులో ఉంచామని తెలిపారు. రొట్టను వ్యవసాయ క్షేత్రాల్లో పెంచి అనంతరం దమ్ము చేస్తే సేంద్రీయ ఎరువుగా ఉపయోగపడి నేలలో సారం పెరుగుతుందన్నారు. మండలానికి 60.8 క్వింటాళ్ళ పిల్లి పెసర, 30 క్వింటాళ్ళ జనుము విత్తనాలు రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. కొత్తగా భూమి కొనుగోలు చేసినవారు 2023-24 సంవత్సరానికి సంబంధించి రైతు భరోసా కోసం ధరఖాస్తు చేసుకునేవారు త్వరితగతిన రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. రైతు భరోసా కేంద్రం ద్వారా సంవత్సరానికి రూ.13,500 అందిస్తుందన్నారు. ఈ నెల 29వ తేదీ లోపు రైతు భరోసా కేంద్రాల్లో అర్హత గల రైతులు సంబంధిత పత్రాలు తీసుకెళ్లి పేర్లు నమోదు చేయించుకోవాలని సూచించారు.

డ్రైనేజీ పనులకు భూమి పూజలు

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉంగుటూరు గ్రామపంచాయతీ జనరల్ ఫండ్ నిధులతో 6వ వార్డులో డ్రైనేజీ పనులకు సర్పంచ్ బండారు సింధు మధుబాబు శుక్రవారం భూమి పూజలు నిర్వహించారు. కార్యక్ర మంలో ఉప సర్పంచ్ పాతూరి జనార్ధన్, వార్డు సభ్యులు మండా మరియా, కొడమంచిలి శాంతి, కార్యదర్శి కె.వి గిరిధర్, సచివాలయ సిబ్బంది కాంట్రాక్టర్ శివప్రసాద రావు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ప్రభుత్వం కట్టుబడి ఉంది

విశాలాంధ్ర -కైకలూరు : ప్రజా సమస్యల పై ప్రభుత్వం కట్టుబడి ఉందని కైకలూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు అన్నారు.కైకలూరు పట్టణం లోని కైకలూరు-2 గ్రామ సచివాలయ పరిధిలోని విజయలక్ష్మి థియేటర్ ప్రాంతంలో జగనన్నే మా భవిషత్తు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భముగా ఎమెల్యే దూలం నాగేశ్వరరావు మాట్లాడుతూ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులతో కలిసి కొన్ని ఇళ్లకు వెళ్లి ఈ కార్యక్రమ ఉద్దేశాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అడివి వెంకట కృష్ణ మోహన్, వైస్ ఎంపిపి మహమ్మద్ జహీర్, గ్రామ సర్పంచ్ డీఎం.నవరత్న కుమారి, చైర్మన్ దండే పుష్పలత, మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు చెరుకువాడ బలరామరాజు, పిఏసీఎస్ అధ్యక్షులు పంజా రామారావు, వైస్ చైర్మన్ కొండరాజు, ఎంపీటీసీ సభ్యులు మంగినేని రామకృష్ణ, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

జగనన్న భూహక్కు విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - గణపవరం: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూ హక్కు కార్యక్రమం విజయవంతం చేయాలని గణపవరం గ్రామ సర్పంచ్ మూరా అలంకారం అన్నారు. శుక్రవారం గణపవరం గ్రామపంచాయతీ కార్యాలయంలో జగనన్న భూ హక్కు భూ రక్ష కార్యక్రమంలో భాగంగా డ్రోన్ ఫ్లేయింగ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రైతుకు భూమీ రీ సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేసి వారికి సమగ్రమైన హద్దులతో పాస్ బుక్ ఏర్పాటు చేస్తారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కాకర్ల విష్ణు శ్రీనివాసరావు, వైయస్సార్ పార్టీ మండల కన్వీనర్ దండ రాము, పంచాయతీ కార్యదర్శి గ్రేడ్1 దార్ల శివరాం ప్రసాద్, మూరా భాస్కరరావు, పంచాయతీ సిబ్బంది, వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అలరించిన వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - లింగపాలెం : ధర్మాజీగూడెంలోని హోలిట్రినిటి ఇంగ్లీషు మీడియం హైస్కూలులో శుక్రవారం జరిగిన 27వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు తల్లిదండ్రులను, అతిథులుగా వచ్చిన ఎమ్మెల్యే, అధికారులను ఆకట్టుకున్నాయి. గ్రామీణ ప్రాంతంలో ఉన్న ఈ స్కూలులో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలను ప్రతీ ఒక్కరూ ప్రశంసించారు. పాఠశాల ప్రిన్సిపాల్ కవిత ఆధ్వర్యంలో సిబ్బంది చేసిన ఏర్పాట్లను అతిథులు అభినందించారు. తల్లిదండ్రులను పిల్లలు గౌరవించే కార్యక్రమ నిర్వహణ ఆకట్టుకుంది. వార్షికోత్సవ వేడుకలో ఎమ్మెల్యే ఎలీజా, జిల్లా విద్యాశాఖాధికారి రవిసాగర్ రిటైర్డ్ అడిషినల్ డీజీపీ పూరేటి విజయానంద్, ప్రొవిన్సిల్ సుపీరియర్ ఫాదర్ మరియ జోజి, హోలిట్రినిటి స్కూలు కరస్పాండెంట్ ఫాదర్ రాజుపాలేటి, మండల విద్యాశాఖాధికారి రామారావు తదితరులు పాల్గొన్నారు. అతిథులంతా పాఠశాల పనితీరును అభినందించారు. ఈ సందర్భంగా ఆటల్లో, విద్యలో, క్రీడల్లో, నృత్యాలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం అతిథులను సత్కరించారు.

టీడీపీలో చేరిన పలువురు యువకులు

విశాలాంధ్ర-తణుకు: పట్టణంలోని యువకులు పెద్ద ఎత్తున మాజీ శాసనసభ్యులు, రాధాకృష్ణ సమక్షంలో శుక్రవారం టీడీపీలో చేరారు. వారికి మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. లోకేష్ బాబు యువగళం పాదయాత్ర 1000కిలోమీటర్లు పూర్తచేసుకున్న సందర్భంగా స్థానిక టీడీపీ నాయకులు పితాని గణేష్, మోపిదేవి శివ, సిరిమల్లె సాంబశివరావు ఆధ్వర్యంలో తణుకు పట్టణానికి చెందిన యువకులు పెద్ద ఎత్తున టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి, మాజీ శాసనసభ్యులు రాధాకృష్ణ మాట్లాడుతూ టిడిపివైపు మొగ్గుచూపుతున్నారన్నారు. యువతను నిర్వీర్యం చేసే విధంగా రాష్టం నుంచి పరిశ్రమలను తరిమికొట్టే విధానాలను వైసిపి ప్రభుత్వం అవలంబిస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో తణుకు పట్టణ అధ్యక్షులు కలగర వెంకటకృష్ణ, నరసాపురం పార్లమెంటు ఉపాధ్యక్షులు బసవరామకృష్ణ, టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సత్ఫలితాలిస్తున్న జగనన్న శాశ్వత భూహక్కు పథకం

విశాలాంధ్ర-భీమడోలు: వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష పథకం సత్ఫలితాలను ఇస్తోందని భీమడోలు తహసీల్దార్ షంషుద్దీన్ అన్నారు. శుక్రవారం భీమడోలు హైస్కూల్ వేదికగా నిర్వహించిన డ్రోన్ సర్వే కార్యక్రమంలో భీమడోలు, పొలసానిపల్లి, సూరప్పగూడెం, గుండుగొలను, అంబరుపేట గ్రామాలకు సుమారు రెండు గంటల డ్రోన్ సర్వే నిర్వహించారు. సర్వేయర్ ధర్మారావు,వీఆర్వో వినయ్ కుమార్,జడ్పీటీసీ భవానీ, సర్పంచ్ లు సునీత, రహేమాబేగం, వెజ్జు బాలాజీ నాయుడు , ఎంపీటీసీలు, మండలంలోని గ్రామ సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ అధికారులు, రెవెన్యూ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్‌లు పునః ప్రారంభిస్తాం

విశాలాంధ్ర - గోపాలపురం : రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే అన్నా క్యాంటీన్ ను పునః ప్రారంభిస్తామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గోపాలపురం నియోజకవర్గం అభ్యర్థి మద్దిపాటి వెంకటరాజు అన్నారు. శుక్రవారం తెదేపా మండల మహిళా అధ్యక్షురాలు ఆలపాటి దుర్గా భవాని కుమార్తె మహిళా క్రికెటర్ కృష్ణ స్పందన పుట్టినరోజు సందర్భంగా అన్న క్యాంటీన్లో సుమారు 300 మంది పైగా భోజనాలు ఏర్పాటు చేశారు. మద్దిపాటి వెంకటరాజు కృష్ణ స్పందన పుట్టినరోజు కేక్ కట్ చేశారు.

అనంతరం మద్దిపాటి. వెంకటరాజు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పేదల పక్షాన పని చేసే పార్టీ అని, పేదలకు పట్టెడన్నం పెట్టే విధంగా నారా చంద్రబాబు నయుడు ఏ ఒక్కరు ఆకలితో ఉండకూడదు అనే ఉద్దేశంతో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేశారని, నేడు సైకో జగన్ మోహన్ రెడ్డి వచ్చాక అన్నా క్యాంటీన్ ను రద్దుచేసి పేదల కడుపు కొట్టాడని విమర్శించారు. గోపాలపురంలో ప్రతి శుక్రవారం అన్న క్యాంటీన్ ను తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు శక్తి వంచన లేకుండా సొంత ఖర్చులతో ఉచిత భోజనాలు ఏర్పాటు చేసి పేదల కడుపు నింపడం అభినందనీయమన్నారు .ఈ కార్యక్రమంలో కాట్రగడ్డ సురేష్ ,వడ్లమూడి రమేష్, జేష్ఠ శ్రీధర్, రాష్ట్ర సాంస్కృతిక ప్రచార కార్యదర్శి నూతంగి దొరబాబు, జేష్ఠ శ్రీనివాసరావు, దేవరపల్లినల్లజర్ల ద్వారకాతిరుమల మండల పార్టీ అధ్యక్షులు ఆంద్రు అనిల్, గన్నమని హరికృష్ణ, లంకా సత్తిపండు, కాకర్ల రామ తులసి, భూరెడ్డి వాసు,ముళ్ళపూడి దొరాజి, బ్రహ్మారాజు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళలకు ఇళ్ల స్థలాల కేటాయింపు చారిత్రాత్మక నిర్ణయం

విశాలాంధ్ర- జంగారెడ్డిగూడెం: ముఖ్యమంత్రి జగన్ 31 లక్షల మంది మహిళలకు ఇళ్లస్థలాలను ఇవ్వడం ఒక చరిత్ర అని చింతలపూడి ఎమ్మెల్యే వి ఆర్.ఎలీజా అన్నారు.మండలంలోని లక్కవరం,టెక్కినవారి గూడెం పంచాయితీల లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ కార్యక్రమం గురువారం జరిగింది.ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు వి.ఆర్.ఎలీజా ముఖ్య అతిథిగా పాల్గొని పట్టాలు పంపిణీ చేశారు. లక్కవరం లో 33 మందికి,టెక్కిన వారిగూడెం కు చెందిన 65 మంది లబ్ధిదారులకు జగనన్న ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కే.స్లీవ జోజి,ఎంపీపీ కొదమ జ్యోతి,జడ్పిటిసి పోల్నాటి బాబ్జి టెక్కినవారి గూడెం సర్పంచ్ గురజాల ధర్మావతి పార్థసారథి, లక్కవరం సర్పంచ్ గెల్లా వెంకటరమణ, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

విశాలాంధ్ర - నిడమర్రు: రాష్ట్ర ప్రభుత్వం పేదలు కోసం ఇచ్చిన స్థలాల్లో గృహ నిర్మాణం పనులు వేగవంతం చేయాలని నిడమర్రు మండల ప్రత్యేక అధికారి ఎం సుబ్రహ్మణ్యం అన్నారు. శుక్రవారం నిడమర్రు మండల పరిషత్ కార్యాలయం లో మండల ప్రత్యేక అధికారి అధ్యక్షతన వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమముల పై మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వారికి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. స్పందన కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులు త్వరగా పరిష్కరించాలని అన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో పి వివి ప్రకాష్, తహసిల్దార్ బి సాయిరాజ్, వ్యవసాయ అధికారి బీస్సీ బాబు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్సులు, వెల్ఫేర్ అసిస్టెంట్స్, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, తదితరులు పాల్గొన్నారు.

అప్పుల ఆంధ్ర ప్రదేశ్‌గా రాష్టం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం: రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న ప్రభుత్వం అభివృద్ధిని గాలికి వదిలి అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా తయారు చేసిందని జనసేన పార్టీ పోలవరం నియోజకవర్గ ఇన్‌చార్జి చిర్రీ బాలరాజు విమర్శించారు. పట్టణంలో శుక్రవారం ఇంటింటికి జనసేన కార్యక్రమాన్ని నిర్వహించారు. చిర్రి బాలరాజు పట్టణంలో ఉన్న ప్రతి షాపును సందర్శించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో ప్రజలకు ఉపయోగపడే విధంగా ఎటువంటి మౌలిక సదుపాయాలు లేవని, డిగ్రీ కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రి, ఫైర్ స్టేషన్, ఏర్పాటుకు అధికార పార్టీ చొరవ చూపడం లేదన్నారు. సంక్షేమ పథకాల పేరు మీద ప్రజా సమస్యలను గాలికి వదిలేసారని, ముఖ్యమంత్రి జగన్ రాష్ట్ర అభివృద్ధిని విస్మరించారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు తోట వీర వెంకట సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు మాదేపల్లి శ్రీనివాస్, చెప్పుల మధుబాబు, ఏపూరి సతీష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆపదలో వున్న వారిని ఆదుకోవటం నిజమైన మానవత్వం

విశాలాంధ్ర-టి నరసాపురం: ఆపదలో ఉన్న వారిని ఆదుకోవటం నిజమైన మానవత్వం అని మాజీ జడ్పీటీసీ సభ్యులు నల్లూరి వెంకట చలపతి రావు అన్నారు. గత కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న రాజు పోతేపల్లి గ్రామానికి చెందిన చిలకా రామకృష్ణకు ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం శుక్రవారం ఆయన అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితుడికి వైద్యం నిమిత్తం తెలుగుదేశం పార్టీ అండగా వుంటుందని తెలిపారు. 28సంవత్సరాల వయసులోనే కిడ్నీ వ్యాధికి గురైన యువకుడిని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో బిసి సెల్ ఉపాధ్యక్షుడు పడమటి శివ , టిడిపి బిసి నాయకులు పేరుబోయిన సూరిబాబు, తెలుగుదేశం పార్టీ మాజీ మండల తెలుగు రైతు అధ్యక్షులు ఘంటా సతీష్, దవులూరి కృష్ణ, మాజీ సర్పంచ్ గుమ్మళ్ళ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విఆర్ రావు జయంతి

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలం పి మల్లవరం గ్రామానికి చెందిన విఆర్ రావు జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు, పి.మల్లవరం గ్రామానికి చెందిన వుంగరాల రామచంద్రరావు (విఆర్ రావు) రెండవ జయంతి సందర్భంగా కుమారుడు రవీంద్ర ఆధ్వర్యంలో ఆయన గృహంలో చిత్రం పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో నిరుపేద ఒంటరి కుటుంబ సభ్యులు వంద మందికి భోజనం పొట్లాలు మరియు మజ్జిగ ప్యాకెట్లు మరియు పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వుంగరాల వెంకటేశ్వరరావు, ధూళిపూడి సుబ్బారావు, వుంగరాల బద్ర, కృష్ణ, చంద్రశేఖర్, శ్రీలక్ష్మి, ధూళిపూడి వెంకటరమణ (బాబి), దున్నా సుబ్రహ్మణ్యం, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ కిట్ల పంపిణీ

విశాలాంధ్ర-దేవరపల్లి: ముస్లింల పవిత్ర రంజాన్ పండుగ పురస్కరించు కొని దేవరపల్లితెలుగుదేశం నాయకులు గన్నమని హరికృష్ణ జీకే యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం దేవరపల్లి మసీదులో ముస్లిం సోదరులకు రంజాన్ సరుకుల గల కిట్లను అందజేశారు. అంతకుముందు గన్నమని హరికృష్ణ దేవరపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆంద్రు అనిల్ ముస్లిం సోదరులతో కలిసి నమాజ్ చేశారు. అనంతరం సుమారు 100 కుటుంబాలకు తోపా కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేతల యాగంటి వెంకటేశ్వరరావు, ఉప్పులూరి రాంబాబు, కొట్టారు ధ్రువకాంత్ , ముల్లపూడి సత్యనారాయణ, పోలుమాటి రామకృష్ణ, జీకే యూత్ సభ్యులు పాల్గొన్నారు. ముస్లిం సోదరులు ఖాదర్ రోషన్, గౌస్ భాష దేశం నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.

సపోర్టింగ్ ఆంధ్రాస్ లెర్నింగ్ ట్రాన్స్‌ఫర్మేషన్‌పై 29 లోపు సర్వే పూర్తి చేయాలి

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలో పాఠశాలలో సామాజిక తనిఖీపై ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు పాఠశాల సామాజిక తనిఖీపై మండల విద్యాశాఖాధికారి పివి ప్రసాదరావు అధ్యక్షతన జరిగిన శిక్షణా తరగతులకు ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల అభివృద్ధి అధికారి నాతి బుజ్జి మాట్లాడుతూ పాఠశాల మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ఎంతో తోడ్పడుతుందని అన్నారు. పాఠశాల అభివృద్ధిలో ఉపాధ్యాయులతో పాటు పేరెంట్స్ కమిటీ భాగస్వామ్యంతో పాఠశాలను అభివృద్ధి చేయాలని సూచించారు. జిల్లా ఏఎల్ఎస్ కో ఆర్డినేటర్ రమేష్ బాబు మాట్లాడుతూ "సపోర్టింగ్ ఆంధ్రాస్ లెర్నింగ్ ట్రాన్స్ఫర్మేషన్" అనే కార్యక్రమం (ఎస్ఏఎల్‌టి)లో ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ, మరియు విద్యార్థులు 'స్కూల్ పర్ ఫార్మేన్స్ యాప్ ద్వారా ఈనెల 29 లోపు సర్వే పూర్తి చేయాలన్నారు. నాడు నేడు మొదటి దశకు ముందు పాఠశాలలు ఏవిధంగా ఉన్నాయో యాప్ ద్వారా అప్లోడ్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ సూర్య లక్ష్మీ, కృష్ణ కాంత్, ప్రధానోపాధ్యాయులు జ్యోతిబసు, శ్రీనివాస్, వంశీకృష్ణ, ప్రసాద్, సిఆర్‌పిలు ఆత్మారావు, జాన్, సధాకర్, ఎమ్ఐఎస్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు

మా నమ్మకం నువ్వే జగన్ మా భవిష్యత్తు నువ్వే

విశాలాంధ్ర - కరప : కరప మండలం పెదకొత్తూరు, యండమూరు గ్రామాలలో శుక్రవారం మాజీ మంత్రివర్యులు కురసాల కన్నబాబు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి జగనే మా భవిష్యత్తు అనే కార్యక్రమాన్ని నిర్వహించుట జరిగింది.

ప్రతి ఇంటికి వెళ్లి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు అందుతున్నది లేనిది అడిగి తెలుసుకుని వారి సమస్యలను పరిష్కరించడం జరిగిందని కన్నబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెంకి శ్రీలక్ష్మి సత్తిబాబు, జడ్పిటిసి వై సుబ్బారావు, వైసీపీ మండల అధ్యక్షులు చింత ఈశ్వరరావు, వైస్ ఎంపీపీ రాఘవులు పెదకొత్తూరు గ్రామ సర్పంచ్ నాగలక్ష్మి బుజ్జి, యండమూరి గ్రామ సర్పంచ్ మారెళ్ళ శ్రీనివాసరావు, విజయ రాయుడుపాలెం గ్రామ సర్పంచ్ సీతారామరాఘవ, కాదా వెంకటేశ్వరరావు, మారేళ్ల వెంకటరమణ, వడ్లపాటి గోపి, రెడ్డి శ్రీను, గృహ సారధులు, వాలంటీర్లు, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

29న టీడీపీ ఆధ్వర్యంలో అఖిలపక్ష బీసీల సమావేశం

విశాలాంధ్ర - కాకినాడ : ఈ నెల 29న కాకినాడ పార్లమెంటుపరిధిలోని బీసీ నాయకులతో అఖిలపక్ష సమావేశం కాకినాడ సూర్యకళామందిరంలో నిర్వహిస్తున్నట్టు టీడీపీ పార్లమెంటరీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కాకినాడలో జరగనున్న బీసీ నాయకుల అఖిలపక్ష సమావేశానికి వైసీపీ మినహా అన్నిపార్టీల నాయకులను ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. బీసీలకు రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయంతో పాటు రాబోయే కాలంలో పార్టీ పరంగా వారిని ఆదుకునేలా కార్యాచరణ ఉంటుందన్నారు. ఈ సమావేశానికి టీడీపీ తరపున అచ్చెన్నాయుడు, అయ్యన్నపాత్రుడు, బండారు శ్రీనివాసరావు, కొల్లు రవీంద్ర తదితరులు పాల్గొంటారన్నారు. 5 పార్లమెంటుల్లోని ముఖ్యనాయకులు 7 నియోజకవర్గాల ఇన్‌ఛార్జులు హాజరై రాష్ట్రప్రజల ఇబ్బందులు, రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, అన్యాయంపై సమావేశంలో చర్చిస్తారన్నారు. నారా లోకేష్ యువగళం పాదయాత్ర 1000 కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు చప్పిడి వెంకటేశ్వరరావు, కోర్పు సాయితేజ, తూము కుమార్ తదితరులు పాల్గొన్నారు.

24న జీ తెలుగులో 'రాధకు నీవేరా ప్రాణం' సీరియల్

విశాలాంధ్ర-రాజమండ్రి: జీ తెలుగు ఛానల్ లో రెండు విభిన్న హృదయాల మధ్య సాగే సరికొత్త ప్రేమకథాంశంతో రూపొందుతున్న 'రాధకు నీవేరా ప్రాణం' సీరియల్ ఈ నెల 24 న ప్రారంభం కానుందని ఆ ఛానల్ ప్రతినిధి చెప్పారు. ఓ చిత్రకారిణి, ఓ పోలీసు అధికారి మధ్య సాగే ప్రణయగాథనే ఈ సీరియల్. ఇద్దరి జీవితాల్లో ప్రమాదం రూపంలో విధి నడిపించే కథతో సాగే ఈ సీరియల్ జీ తెలుగు ప్రేక్షకులకు దగ్గరవ్వబోతుందన్నారు. తన అభిరుచిని సానబెడుతూ మంచి కళాకారిణిగా రాణిస్తూ కుటుంబ బాధ్యతలతో సాగిపోతున్న రాధిక జీవితం ప్రమాదం బారినపడి ఏమైపోయింది?, హాయిగా సాగిపోతున్న ఓ పోలీసు అధికారి జీవితంలో సంభవించిన పెనుప్రమాదం అతనిని ఎలా మార్చింది? మోడువారిని అతని మనసుని ప్రేమ ఎలా కరిగించింది? ఈ భిన్న ధ్రువాల మధ్య ప్రేమ ఎలా వికసిస్తుంది? అనే అంశాలు 'రాధకు నీవేరా ప్రాణం' లో ఉన్నాయన్నారు. ఈ సీరియల్లో నిరుపమ్ పరిటాల, గోమతి ప్రియ జంటగా నటిస్తుండగా, చైత్రా రాయ్ కీలకపాత్రలో కనిపించనున్నారన్నారు. 'రాధకు నీవేరా ప్రాణం', ఈ నెల 24న ప్రారంభం అయ్యి, సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు రాత్రి 7:30 గంటలకు, జీ తెలుగులో ప్రసారం కానుందని, ఆదరించాలని కోరారు.

టేకిలో వైభవంగా ముత్యాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవం

విశాలాంధ్ర - కపిలేశ్వరపురం : అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం టేకి గ్రామంలో కొలువైయున్న ముత్యాలమ్మ అమ్మవారి జాతర, మహోత్సవ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాత్రి గరగ నృత్యాలు, శక్తి వేషాలు, విచిత్ర వేష ధారణలతో భాజా భజంతులతో బాణాసంచా కాల్పులతో వైభవంగా నిర్వహించారు. శుక్రవారం వేకువ జాము నుండి గ్రామస్తులు అమ్మవారిని దర్శించుకుని ముడుపులు మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈ ఉత్సవాల్లో ఆలయకమిటి సభ్యలు తదితరులు పాల్గొన్నారు.

అసమర్ధత మంత్రి ఆదిమూలపు సురేష్

విశాలాంధ్ర -కైకలూరు : రాష్టంలో జగన్ రెడ్డి మంత్రి వర్గంలో మంత్రి ఆదిమూలపు సురేష్ తన పరిపాలనలో అసమర్ధతను కప్పిపుచ్చుకునేందుకే మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను అడ్డుకునేందుకు దళితులను అడ్డుపెట్టుకున్న అసమర్ధుడని తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,తేరా రమేష్,ఈదా వెంకటస్వామి,సదర్ల సూరి,కురేళ్ళ ఏడుకొండలు,బళ్ళ రాజు, పళ్ళెం తాతారావు,నెరేళ్ళ వంశీ కృష్ణ లు విమర్శించారు.ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం లో నిర్వహిస్తున్న ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్న నారా చంద్రబాబునాయుడు పర్యటన ప్రజల నుంచి మంచి స్పందన వస్తున్నందుకు తట్టుకోలేక దళితులను అడ్డుపెట్టుకొని చిల్లర రాజకీయాలు చేస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్ చేష్టలను రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు.అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి దళితుల 27 సంక్షేమ పథకాలు రద్దు చేసినప్పుడు మాట్లాడని మంత్రి సురేష్ తన సొంత నియోజకవర్గంలో దళితుల్ని రెండు మూడు గ్రూపులుగా విడగొట్టి అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడిచిన మంత్రి ఆదిమూలపు సురేష్ దళిత ద్రోహి కాదా అని ప్రశ్నించారు. దళితులు అభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు చంద్రబాబునాయుడు అన్నారు. అలాంటి వ్యక్తిపై బుడదల్లే కార్యక్రమం పెట్టుకున్న వైయస్సార్ సిపి ఇకనైనా ఆపి రాష్ట్ర ప్రజలకి మంచి చేసే విధంగా వ్యవహరించాలని అన్నారు.

ఏఐవైఎఫ్ కు ఎక్సైజ్ అధికారి హామీ

విశాలాంధ్ర - విజయవాడ : వేకువజామున మద్యం షాపు తెరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏఐవైఎఫ్‌కు ఎక్సైజ్ అధికారి హామీ ఇచ్చినట్లు ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి బెవర శ్రీనివాసరావు తెలిపారు. మార్చి 28 న చిట్టినగర్ సెంటర్లోలోనూ, మరోసారి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఆఫీస్ దగ్గర ఉదయం 5 గంటలకే బార్లు తీస్తున్నారని నిరసన కార్యక్రమాలు చేపటిన్ట అనంతరం కలెక్టర్ ఢిల్లీ రావు, ఎక్సైజ్ శాఖ అధికారి ఎస్పై యనమల ఈశ్వర్ రావులను బార్లు పై చర్యలు తీసుకోవాలని కోరటం జరిగిందని గుర్తు చేశారు. కలెక్టర్ అదేశానుసారం వారం రోజుల్లో బార్లు, వైన్ షాపులపై తనిఖీలు నిర్వహిస్తామని విజయవాడ నగర యువజన సమైక్య అధ్యక్ష కార్యదర్శులు కాళ్ల విజయ్, బెవర శ్రీనివాసరావులకు హామీ పత్రం అందించారు.

పౌరులకు ఉత్తమసేవలందించాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : పరిపాలనా వ్యవస్థకు మూల స్థంబాలుగా వ్యవహరిస్తూ పౌరులకు ఉత్తమ సేవలు అందించడమే సివిల్ సర్వెంట్ల లక్ష్యమని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అన్నారు. శుక్రవారం జాతీయ పౌర సేవల దినోత్సవం (నేషనల్ సివిల్ సర్వీసెస్ డే) పురస్కరించుకుని స్పందన సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, జాయింట్ కలెక్టర్ డా. అపరాజితసింగ్తో కలసి అధికారులచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పౌరులకు సేవ చేయడం కోసం సివిల్ సర్వెంట్లు తమను తాము తిరిగి అంకితం చేసుకునేందుకు, ప్రజాసేవ, పనిలో శ్రేష్టతను వారి కట్టుబాట్లను పునరుద్ధరించడానికి ప్రతి సంవత్సరం ఏప్రిల్ 21న సివిల్ సర్వీసెస్ డేని భారత ప్రభుత్వం జరుపుకుంటుందన్నారు. 1947లో స్వతంత్ర భారత దేశపు మొదటి హెూంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసెస్ ఆఫీసర్ల ప్రొబేషనర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వంలోని వివిధ స్థాయిల్లో పనిచేస్తున్న సివిల్ సర్వెంట్లు దేశ పరిపాలన వ్యవస్థకు మూల స్థంబాలుగా వ్యవహరిస్తారు అన్న ఆయన మాటలను ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు. ఆయన మాటలను స్ఫూర్తిగా తీసుకుని పౌరులకు సేవలు అందించడంలో ఎలాంటి తారతమ్యం చూపకుండా, అవినీతిరహిత సేవలు అందించడానికి అధికారులు నిత్యం కృషి చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఆర్వో ఎం. వెంకటేశ్వర్లు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ చైతన్య, వివిద శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు జవాబుదారీగా ఉండండి

విశాలాంధ్ర-పెడన: అధికారులందరూ నిరంతరం ప్రజలకు జవాబు దారితనంగా ఉండాలని, ప్రజల సమస్యలు తీర్చడంలో ఎటువంటి అలసత్వం ప్రదర్శించరాదని మంత్రి జోగి రమేష్ సూచించారు. పెడన పట్టణ మార్కెట్ యార్డ్ సమావేశ మందిరం నందు కృత్తివెన్ను మండలానికి చెందిన రెవెన్యూ, గ్రామీణ, మంచినీటి సరఫరా, పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖ, హౌసింగ్, విద్యుత్ శాఖ, మత్స్యశాఖ, వ్యవసాయ శాఖ, ఇరిగేషన్ తదితర కీలక శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది మరియు కృత్తివెన్ను మండల ప్రజా ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో మంత్రి జోగి.రమేష్ పై విధంగా పేర్కొన్నారు. ముఖ్యంగా వేసవికాలం దృష్టిలో పెట్టుకొని ప్రజలకు స్వచ్ఛమైన మరియు సురక్షిత మంచినీరు అందించే విధంగా అన్ని రకాల చర్యలు చేపట్టాలని మంత్రి గ్రామీణ మంచినీటి సరఫరా అధికారులను మరియు సిబ్బందిని ఆదేశించారు. తీర ప్రాంత గ్రామాల్లో ప్రజలు ఎవరు కూడా దాహార్తితో బాధపడకూడదు అని అలాంటి సమస్యలు మరలా తన దృష్టికి వస్తే అధికారులు బాధ్యత వహించాల్సి వస్తుందని మంత్రి స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశం మార్కెట్ యార్డ్ చైర్మన్ కొల్లాటి గంగాధరరావు, జడ్పిటిసి మైలా రత్నకుమారి, మండల పార్టీ అధ్యక్షుడు వైదాని వెంకటరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లా.సూరిబాబు సచివాలయాల మండల కన్వీనర్ కొక్కిల గడ్డబాబ్జి, వ్యవసాయ సలహా మండలి సభ్యుడు వల్లబు బాబురావు, నాయకులు పాల్గొన్నారు.